స్వీట్ హోమ్‌లో స్పీడ్ బ్రేకర్స్ వొకవిధంగా యాక్సిడెంట్సేమో!

అందమైన ఆదివారం. అందినంతవరకు నిద్రసుఖాన్ని ఆస్వాదించడం ఆనందరావు హాబీ.

ఆనందలోకాల్లో విహరిస్తున్న ఆనందరావుని ఈ లోకంలోకి తెచ్చిపడేసింది శ్రీమతి ఆనందరావు - ఆవిడే అరుణాదేవి.

స్వీట్ హోంలో స్పీడ్ బ్రేకర్స్

ఎమ్. హేమలత



"ఏమండోయ్ కాఫీ...." అంటూ.

బద్ధకంగా ఒళ్ళు విరుచుకున్న ఆనందరావు భార్య ముఖంలోకి ప్రేమగా చూసి, మరింత ముక్కువగా! కప్పుతోబాటు చెయ్యి అందుకున్నాడు

"సర్లెండి సంబడం! పొద్దుటే మీతో సరాగాలాడుతూ కూచుంటే ఇక నా పని అయినట్లే! అదిగో....! అప్పుడే మీ సంతానం పాలకోసం ఢంకా బజాయించేస్తున్నారు...." విసురుగా చెయ్యి లాక్కుంది అరుణ.

"ఛా....ఛా....లైఫ్‌లో థ్రిల్ అంటూ లేకుండా పోతున్నదికదా! ఏం, ఒక్క నిమిషమలా చెయ్యి యిచ్చేసి నిలబడితే నీ సొమ్మేం పోయింది....?" కాఫీ సిప్‌చేస్తూ విసుక్కున్నాడు ఆనందరావు.

"ఊ....థ్రిల్...అదొక్కటే తక్కువ మన బతుక్కి...." అరుణ మాటలు పూర్తి కాకుండానే జ్యేష్ఠపుత్రుని కేక శరవేగాన వచ్చి తాకింది.

"మమ్మీ....స్వేత టూత్‌పేస్ట్ అంతా కొరికేస్తూంది...." అంటూ.

"అమ్మ బాబోయ్....! చెక్క బిళ్ళలాంటి పన్నెండు రూపాయలు పోసి మొన్ననే కొన్నానా ట్యూబ్." అంటూ

కాఫీ కప్పునలా భర్త చేతిలో వదిలేసి పరుగెత్తింది అరుణ.

టూత్‌పేస్ట్ ట్యూబ్‌ని స్వేత చేతిలో నుంచి లాక్కుంది అరుణ. అంతే! కొట్టినట్లే పెద్దగా ఏడ్వడం మొదలెట్టింది ఆ రాలుగాయి- నాలుగేళ్ళ స్వేత.

"దొంగ భడవా..! కొట్టకుండానే ఏడుపు మొదలెడితే ఇక కొట్టదని కదూ నీ ధైర్యం ....?"

కిందపడ్డ పేస్ట్‌ని తీయనూలేక, అలాగే నేలమీద వదిలేయలేక బాధపడిపోయింది అరుణ.

"మమీ్మ.... నాకు బూస్ట్...." ఆరేళ్ళ కవిత చెంగుపట్టుకు లాగింది.

"పాలు కావాలేం .... పాపం! చిన్నపిల్ల తెలియక పేస్ట్ పాడుచేస్తే వస్తువు పాడవుతూంది, తీసి దాచాలని నీకు తెలియదటే!" కవిత వీపుమీద ఒక్కటి అంటించింది అరుణ

"అన్యాయం .... అన్యాయం ....! ఇంత ఘోరం ఎక్కడయినా వుందా! తప్పు ఒకరిదయితే శిక్ష వేరొకరిదా ....?" రంగ ప్రవేశం చేశాడు ఆనందరావు.

"డాడీ...." అంటూ ఆనందరావుని అంటుకపోయి బావురుమంది కవిత.

"అబ్బబ్బ.... చచ్చిపోతున్నాను బాబూ ఈ పిల్లలతో ....! ప్రొద్దుటే మీ రాగాలేంటి ....? ఔన్లే .... అందరిళ్ళల్లో రేడియోలు, టేప్ రికార్డులు ....! మరి మనింట్లో ఈ రాగమన్నా వుండద్దూ ....?" పిల్లలకి పాలు కలపడానికి వంటింట్లో కెళ్ళింది అరుణ

పాలుతాగిన పిల్లలు ముగ్గురూ ముందు గదిలో ఆటల్లోపడ్డారు. మిక్సర్‌లో పెసరపప్పు వేస్తున్న అరుణదగ్గరికి చేరాడు ఆనందరావు. "పెసరట్టులోకి ఉప్మా చేస్తున్నావుకదూ ....!" అంటూ.

"ఆహా .... మీకేం, ఎన్నెన్ని కోర్కెలన్నా కోర్తారు .... ఇన్నిరకాలు చేయడానికి నాకున్నవి రెండే చేతులు. రెండే కాళ్ళు ...."

"పోన్లే అరుణా! నీకు ఓపికలేకుంటే మానేయ్! అందుకని ఇంత చదువెందుకు చదువుతావు..? అయినా నువ్వేగా పెసరట్టులోకి వుప్మా అలవాటు చేశావ్ ....! పెళ్ళయిన కొత్తలో అయితే ఇద్దరం ఆదివారం నాడు ఎంత సరదాగా టిఫిన్లు చేసుకొని తినేవారం ...!"

"సరేలెండి ...! ఆ రోజులు మళ్ళీ రమ్మన్నా రావు. ఇప్పుడు ఆదివారం అంటేనే భయమేస్తూంది పిల్లల తలంట్లు, యూనిఫారమ్ గోల, ఒకటా....?" పెనం

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట .... విజయవాడ - 2.

పండు వెన్నెలలా పరవశింపజేసే
మల్లాది వెంకట కృష్ణమూర్తి రచనలు

దూరం 12.00
ఎన్నో వందల మైళ్ళ దూరంలో వున్నా, ఎన్నడూ ఒకరినొకరు చూసుకోక పోయినా పృథ్వీరాజ్, సువర్చల గుండె తలుపుని ఎలా తెరవ గలిగాడు! చదవండి!

నీతిలేని మనుషులు...10.00
బ్రహ్మదేముడు కొనుప్పు నొప్పులను మొగాళ్ళనించి ఆడవాళ్ళకి బదిలీ చేసిన జోకు తెలుసా? నీతిలేని మనుషులు చదవండి! మీకే తెలుస్తుంది_

* పుస్తకం ధర M.O. చేయండి!
నవసాహితి బుక్ హౌస్
ఏలూరురోడ్డ్, విజయవాడ-2

రిజిస్ట్రేషన్ అర. ఎం. పి.

బి.ఐ.ఎం.ఎస్. /బి.ఏ.ఎం.ఎస్.

మార్గదర్శక వివరాలకు వ్రాయండి.

REGISTRATION INSTITUTE
(OPP. CHAWLA ELECTRONICS)
D-31, LAXMI NAGAR, DELHI-92

సినీ తారలు

శ్రీదేవి,సుజాత,జయసుధ,జయప్రదల ఫోటోల సెట్టు 6రూ.ఏయన్నార్,ఎన్టీఆర్, శోభన్‌బాబు,కృష్ణ,కృష్ణంరాజులఫోటోల సెట్టు 6రూ.తెలుగు,హిందీతారల అడ్రసులు(ఫోనునంబర్లతోసహా) గల పుస్తకం 2రూ.ఎం.వో.చేయండి!

వై.కె.మూర్తి
దాసరివారివీధి, విజయవాడ-2

జౌలిక్ లోషన్
గజ్జి,తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును

ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

మీదపెసరట్టుని పళ్ళెంలోవేసి టేబిల్‌దగ్గర కూచున్న భర్తకందించింది అరుణ.

"చాలా బాగుందోయ్ పెసరట్టు. అరే, అదేంటి ఉప్మాకూడా చేశావే....! అమ్మ దొంగా....! ఇన్ని అబద్ధాలెప్పుడు నేర్చుకున్నావ్? అందుకే యిద్దరు ఆడపిల్లల్ని కన్నావ్....!"

"ఔనౌను....నేనే కన్నాను." ముసి ముసిగా నవ్వింది అరుణ.

"సర్లేవోయ్ బడాయి! పెసరట్టు ఎంతబాగా కుదిరిందో ఒక్కమారిలా రుచి చూడు" భార్యనోటికి పెసరట్టుముక్క అందించాడు ఆనందరావు.

"డాడీ....! నాకు పెసరట్టు..."అంటూ వినయ్‌వచ్చి ఆనందరావు వీపుమీద వాలాడు.

'ఊ....ఊ... నాకు మమ్మీ—టిఫిన్...' అంటూ అక్కచెల్లెళ్ళిద్దరు తయార్!

"ఉండండ్రా....డాడీ తిన్నాక తిందురుగాని" కసురుకుంది అరుణ.

"ఒద్దొద్దు అరుణా! పిల్లలు తిన్నాక నేను తింటాను. వాళ్ళకి పెట్టేయ్!" టేబిల్ ముందునుంచి లేచిపోయాడు ఆనందరావు.

ప్రాణం వుసూరుమంది అరుణకి. ఈ మాయదారి పిల్లలతో తిండి తినడానికి కూడా కుదరదు. విసుక్కుందే కాని వెంటనే తల్లిప్రాణం మనస్సును మంద లించింది. ముగ్గురికి పెసరట్లు వేసి పెటి మళ్ళీ ఆనందరావుకి వేసి తీసికెళ్ళేసరికి ఆయనగారు పేపర్ చదవడం కూడా అయి క్షురకర్మలో కూచున్నారు.

"అరే..! టిఫిన్ తెచ్చావా..? అక్కడ పెట్టు. తర్వాత తింటాను." అన్నాడు అద్దంలో నుంచే భార్యను చూసి.

"ఈ చల్లారిన పెసరట్టే మీకు గతి" అరుణ ప్లేటుని అక్కడే టీపాయ్‌మీద పెట్టి వెనుతిరిగింది.

"నువ్వు తిన్నావా అరుణా....!" అన్నాడు ఆనందరావు.

"తింటాన్లెండి తినక తప్పుతుందా.." వెళ్ళిపోయింది అరుణ.

ఏంటో అరుణకీమధ్య కోపతాపాలు, చిరాకు పరాకులు ఎక్కువైపోయాయి. ఇదివరకు ఎంత సరదాగా గడిచిపోయేవి రోజులు! సెలవురోజు అంటే పండుగ రోజే! పొద్దుటినుంచి రాత్రివరకు సరి పడ్డ కార్యక్రమం ముందటి రోజే సిద్ధం చేసేది అరుణ. ఒక్క నిమిషంకూడా ఒకర్నొకరు విడిచిపెట్టకుండా గడిపేవారు. ఇప్పుడో! రోజులో మూడు వంతుల టైము పిల్లలతో సరిపోతున్నది. లైఫ్ అందుకే మరీఇంత డల్‌గా తయారయింది.

"డాడీ....!" వినయ్ పిలుపు.

"ఏంట్రా...." అంటూ ఇటు తిరగడంలో గడ్డంమీద బ్లేడు తెగింది.

"అబ్బబ్బ....! ఏంట్రా ఆ గావుకేకలు....?" బాధలో పెద్దగా అరిచాడు ఆనందరావు.

"ఏంలేదు డాడీ! స్వేత మాగజైన్‌లో పేజీలు చింపుతూంది" కామ్‌గా జవాబిచ్చాడు పుత్రరత్నం.

"రామ.... రామ....! అది ఆఫీస్ లైబ్రరీదిరా! రేపు ఆ రామారావు నా పీక పట్టుకుంటాడు.... పిల్లలికి అందకుండా పుస్తకాలు దాచాలండీ.... అంటూ"

"వెధవా....! అక్కడినుంచి పొలికేకలు పెట్టకపోతే పుస్తకం లాక్కోలేవురా...." వినయ్‌నే నాలుగుతిట్టి స్వేత

వెలువడింది!
సంచలనాత్మక హాస్యపూరిత
చలం నవల
మైదానం
వెల: 6.00
అరుణా పబ్లిషింగ్ హౌస్

అశోకా పెన్స్
& బాల్ పెన్స్
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారు చేయబడుచున్నవి.
అశోకా పెన్ వర్క్స్, తెనాలి (ఆంధ్ర)

PASS PRIVATELY
B. A., B. Com.,
Two Sittings
For S.S.L.Cs./Matrics passed
HR. SEC., (.P.)
For VIII Std. Passed
Arts, Commerce & ScienceGR
M.A., M.Com., M.Sc.,
(Maths)
Venkateswara & Meerut
D. Com. (I. M. C.)
Best Oral/Postal Classes
Prospectus Rs. 3/-
Kanchi Educational Institute,
7, Sardar Patel Road,
Adyar, MADRAS-20.

చేతిలోని కారవాన్ (Caravan)లాక్కున్నాడు ఆనందరావు. అప్పటికే రెండు పేజీలు చింపేసింది శ్వేత.

"ఎక్కడి పిల్లలురా బాబూ! అయినా పొద్దుటే ఏదో హోంవర్క్ చేసుకోక ఏంట్రా ఈ అల్లరి....?!" అంటూ గదమాయించాడు పిల్లల్ని. వినయ్, కవిత పుస్తకాలు ముందేసుకున్నారు బుద్ధిగా.

తనేం చేయాలో తోచక నోట్లో వేలేసుకొని నిల్చుంది శ్వేత.

"అమ్మా....! తమరిక లోపలికి తగలడండి. ఇక్కడ చేసిన నిర్వాకం చాలు" లోపలికి తోశాడు చిన్నదాన్ని. ఆదున్నొక్క రాగంతో అమ్మను చేరింది శ్వేత.

"ఎందుకు తల్లీ! ఏడుస్తున్నావ్....? ఏం ఘనకార్యం వెలగబెట్టి వచ్చావ్....?" కుక్కర్ స్టవ్‌మీదపెట్టి శ్వేతనెత్తుకొని సముదాయించింది అరుణ.

"డాడీ కొట్టారు!" ముద్దు ముద్దుగా ఫిర్యాదుచేసింది శ్వేత.

పిల్లల్ని ఎంతో గారాబంగాచూసే ఈయనగారు ఈమధ్య ఎందుకో బాగా మారిపోతున్నారు. తనెప్పుడయినాపిల్లల్ని కొడ్తే "బెదిరించి పెంచే పద్ధతి మంచిది కాదు ప్రేమతో నచ్చచెప్పుకోవాలి...." అంటూ పిల్లల్ని సమర్థించే ఈయనే పిల్లల్ని కసురుకుంటున్నారు. ఆయన్నని ఏం లాభంలే! పిల్లలు పెరిగేకొద్దీ అల్లరీ పెరుగుతూంది. వాళ్ళ అవసరాలు తీర్చడానికే తనకి టైము, ఓపిక వుండడంలేదు. ఇదివరకులాగా ఆయన వెంబడి పరుగులు తీయడం లేదని ఆయనకి ఉక్రోషం....! మనస్సులోనే నవ్వుకుంది అరుణ.

భోజనాల కార్యక్రమం పూర్తయింది. ఎండపూట కాస్సేపు పడుకోండర్రా అంటే ముగ్గురిలో ఏ ఒక్కరూ వినరే....! ఎక్కడా స్థలం లేనట్లు ఆనందరావు మంచంలోనే చేరారు. ఇలా కాదని ముగ్గురినీ తలో దెబ్బవేసి ముందు గదిలో ఫేన్ కింద పడుకోబెట్టింది అరుణ.

"అమ్మయ్య! రణరంగం తగ్గిందిరా బాబూ!" అంటూ చాప వేసుకొని నడుం వాల్చింది అరుణ.

"అరూ....! అరుణా....! ప్లీజ్...." అన్నాడు ఆనందరావు తన పక్కచోటు చూపిస్తూ.

"ఇక చాల్లే ఊర్కోండి..! ఏక్షణంలోనయినా పిల్లలు లేచి రాగల ప్రమాదముంది.." నవ్వుతూనే తిరస్కరించింది అరుణ.

"హాలీడే అంటే జాలీడే అనుకునేవాడిని ఇదివరకు. బోరుడే అయి కూచుంది నా పాలిట! స్వంత పెళ్లాంతో కబుర్లాడడానికి కూడా విన్నపాలు చేసుకోవాలి..ఖర్మ..!" బాగా కోపం వచ్చేసింది మానవుడికి! నవ్వుకుంటూ పడుకున్న అరుణ ఎవరో డోర్ బెల్లు కొట్టడంతో లేచి వెళ్ళి తలుపు తీసింది.

"అమ్మగారూ! పిల్లలికి ఎప్పటి నుంచి స్కూలు?.." అంటూ గుమ్మంలో నిలబడ్డాడు. రిక్షాలో రోజూ పిల్లల్ని స్కూలుకి తీసికెళ్ళే వెంకటేషు.

"ఔను వెంకటేషూ....! నేనే సుబ్బితో కబురు చేద్దామనుకుంటున్నాను. ఎల్లుండి నుంచే పిల్లలకుస్కూలు. ఉండుండు ఒక్కక్షణం ఆగు...." అంటూ లోపలికెళ్ళింది అరుణ.

అలిగి పడుకున్న భర్త చెంతకు చేరింది అరుణ- "ఏమండోయ్ మాట!" అంటూ. మరింత బిగుసుకొని అటు తిరిగి పడుకున్నాడు ఆనందరావు.

"మీ కోపతాపాలు తర్వాతకాని నేనో మాట చెప్తాను వింటారా....?"

"ఏవిటట....?" అన్నట్లు చూశాడు ఆనందరావు.

"వెంకటేషు వచ్చాడు రిక్షా తీసుకొని. పిల్లలు ముగ్గుర్నీ మంజుల దగ్గరికి పంపుదామా....? ఈ రోజు టి. వి.లో మూవీ కూడావుంది. సినిమా అయిపోగానే దిగబెట్తాడు వెంకటేషు...."

"హాయ్....! ఎంత బ్రహ్మాండమైన అయిడియా....!"

అమాంతం లేచి కూచున్నాడు ఆనందరావు

వెంకటేషుమాటలలికిడికిలేచిపోయిన అరుణ సంతానం "మమ్మీ..? ఎక్కడికి ఆంటీఇంటికా" అంటూ అరుణని చేరారు. "నువ్వు రావా మమ్మీ...." అని అడిగాడు వినయ్.

"చూడు వినయ్! మీ డాడీకి బాగా తలనొప్పిగా వుందట! నాకేమో ఇంట్లో బోలెడు పని. ఆంటీ ఇంట్లో అల్లరి చేయకుండా ఆడుకోండి. సినిమా అవగానే వెంకటేషుతో వచ్చేయండి"

"అలాగే మమ్మీ...." అంటూ సంతోషంగా ఒప్పేసుకున్నాడు వినయ్. అన్న వెంబడి చెల్లెళ్ళు తయారయ్యారు మేము కూడా అంటూ.

పిల్లల్ని చకచకా తయారుచేసింది అరుణ. వాళ్ళకి మళ్ళీ పాలు కలిపియిచ్చి, రిక్షా యెక్కించేసరికి మూడయింది.

"వెంకటేషు! మర్చిపోకుండా రాత్రి తొమ్మిదింటికి మంజుల అమ్మగారింటి

"వెళ్ళి పిల్లల్ని తీసుకురా....! జాగ్రత్త.." అప్పగింతలు పెట్టింది అరుణ.

"అలాగేనండీ! ఎన్నిమార్లు నేను పార్టీలకని పిల్లల్ని ఆరింటికి తీసికెళ్ళ లేదూ!" రిక్షాపోనిచ్చాడు వెంకటేషు.

"మమ్మీ టా టా...." పిల్లలు ముగ్గురికీ టాటా చెప్పి తలుపు వేసుకొని గదిలోకొచ్చింది అరుణ.

"అమ్మయ్య! ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు.. ఎన్నేళ్ళకెన్నేళ్ళకీ ఏకాంతం...." అంటూ భార్యని మంచం మీదకి లాగాడు ఆనంద రావు.

"ఏంవిటో నండీ! పిల్లల్నలా పంపిస్తూంటే నాకేంటోగిల్టీగా అన్పించింది.."

"యూ సెంటిమెంటల్ ఫూల్! ఇలా నీతో ఆర్గ్యూ చేస్తూంటే టైమంతా వేస్ట్-" ఆనందరావు వాగ్ధాటిని ఆపుతూ బెల్లు ట్రింగుమని మోగింది. 'ఈ తడవ ఎవ రబ్బా' అనుకుంటూ అరుణ భర్త చేతులని తొలగించుకొని గుమ్మంలోకొచ్చి తలుపు తెరచింది.

"తొరగా అంట్లేయండమ్మగారూ! నాలు గిళ్ళలో అంట్లు తోమి నేను బేగిన టి. వి. కెళ్ళాల...." చీపురందుకుంది సుబ్బి. సర్కారు ఎక్స్‌ప్రెస్‌కయినా కొంత స్పీడు తగ్గుతుందేమోకాని సుబ్బికిమాత్రంకాదు. అది వచ్చిందంటే యిక గాలి దుమారమే!

పంచవన్నెలు మారుతున్న ఆనంద రావు ముఖాన్ని చూసిన అరుణకి నవ్వాగ లేదు. సుబ్బి పని పూర్తయేసరికి అరుణ కూడా గబగబా వంటకానిచ్చి శుభ్రంగా స్నానంచేసి తెల్లటి ఇస్త్రీ చీర కట్టుకుంది. అందంగా అలంకరించుకున్న అర్ధాంగిని చూసి ఆనందరావు కోపాన్ని మరిచాడు.

తనుకూడాహుషారుగా ఈలపాట పాడు కుంటూ ఈజీచెయిర్‌ని అలంకరించాడు.

సుబ్బిని సాగనంపి. మల్లెపూలు అమ్మ కానికి వస్తే కొనుక్కొని ఆనందరావు కుర్చీదగ్గరే కూచుంది అరుణ పువ్వులు కడ్తున్న భార్యనే చూస్తున్నాడు ఆనంద రావు.

"ఏంటలా చూస్తున్నారు?" అంది నవ్వుతూ అరుణ.

"ఇలా ఇంత ప్రశాంతంగా, కుదురుగా నువ్వు నా దగ్గర కూచుని ఎన్నిరోజు లయిందో....?"

"పిల్లలున్నాక అలా ఎలా కుదుర్తుం దండీ... ?"

'కుదరడం, కుదరకపోవడం మన చేతి లోనే వుందే భామామణీ! ఈ రోజు చూడు నీ బుర్ర అమోఘంగా పని చేసి మన కెంత ఆనందాన్ని ప్రసాదించిందో...! పిల్లలూ హాపీగా వుంటారు.... మనకీ కొంత రిలీఫ్...." అరుణ జడ పట్టుకొని లాగాడు ఆనందరావు.

"అబ్బ....! వూరోక్కోండి" పిల్లలొస్తారు" అనిఅనలేదు అరుణ. ముగ్ధమోహనంగా నవ్వింది భర్తకేసి చూసి.

గ్రీన్ సిగ్నల్‌ని అందుకొన్న ఆనంద రావు నెమ్మదిగా భార్య ప్రక్కనే కూచున్నాడు.

"అదిగో....! ఇలాగయితే ఇక నేను పూలు కట్టినట్లే! పిల్లలు లేరుకదా అని మీరు మొదలెట్టారా .... అల్లరి....!" గోముగా భర్తచేతిని ఆవలికి తోసింది అరుణ.

"సాయం చేస్తానంటే వొద్దంటా వేంటోయ్....!" అంటూ యిన్ని మల్లె పూలుతీసి అరుణ తలమీద పోశాడు ఆనందరావు. కిలకిలా నవ్వింది అరుణ.

భార్యనవ్వుతో పరవశిస్తున్న ఆనంద రావుకి మొదటిమారు బెల్లు విన్పించలేదు. మరింత గట్టిగా రెండవమారు మోగిన బెల్లు శబ్దానికి భార్యాభర్తలిద్దరు వులిక్కి పడ్డారు.

"ఎవరు చెప్మా....?" అంటూ ఆముదం తాగిన ముఖం పెట్టాడు ఆనందరావు.

ఏమో! అంటూ పైకి లేచింది అరుణ.

అప్పటికే ఇల్లు దద్దరిల్లేటట్లు మోగి పోతూంది బెల్లు. పరుగు పరుగున వెళ్ళి తలుపుతీసిన అరుణ నిశ్చేష్టురాలై నిలబడి పోయింది, "ఆంటీ" అంటూ లోపలికి దూసుకు వచ్చినమంజుల పుత్రద్వయాన్ని చూసి.

"హాయ్ అంకుల్!" కిశోర్ ఆనంద రావుకో గ్రీటింగ్ పడేసి ఒక్క గెంతు గెంతి మంచం మీద పడ్డాడు.

"మంచినీళ్ల ఆంటీ" అంటూ కిరణ్ ఫ్రిజ్ డోర్‌ని ఒక్క లాగు లాగాడు.

"మమ్మీ, డాడీ ఏరీ....?" అంది ఎలాగో గొంతు పెగల్చుకొని అరుణ.

"డాడీకి మాంచి తలనొప్పట, మమ్మీ కేమో ఇంట్లో బోలెడు పని." దిండుతో మంచం మీదే ఫుట్‌బాల్ ఆడేస్తూ జవా బిచ్చాడు కిశోర్.

"వినయ్, కవిత, శ్వేత ఏరాంటీ...?" కిరణ్ అడుగుతున్న ప్రశ్నకి జవాబివ్వ డానికికూడా తోచక అలాగే నిలబడి పోయారు మిసెస్ అండ్ మిస్టర్ ఆనంద రావ్....!